సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 156 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- మంగళవారం 03 జూన్ 2025

## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం

- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,2(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే వివరాలు 2లో

## తెలంగాణ అవతరణ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు



**న్యూఢిల్లీ,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా వివరాలు 2లో

## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

### - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్



**హైదరాబాద్,2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్‌ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరో వైపు, ఇవాళ తెలంగాణ భవన్‌లో వివరాలు 2లో

## అభివృద్ధిలో కెసిఆర్..
## అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్



**హైదరాబాద్,2(పీసీడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

### - హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

**హైదరాబాద్,2(పీసీడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో వివరాలు 2లో

## హరీష్ రావును కలవాల్సిన
# అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**హైదరాబాద్,2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. వివరాలు 2లో



## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

## ఆగస్ట్ 15 నాటికి
## భూ సమస్యలు పరిష్కారం

- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**జనగామ,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నా మన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వివరాలు 2లో

## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హస్సెట్ దేరేజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్దా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్ల జో అచ్చిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మం త్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్

**హైదరాబాద్,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.



## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్–2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్దాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ ఛైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి–బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి–బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు.హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సెటైర్లు వేస్తూ – 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ– చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈటెల బిజెపిలో ఉన్నట్లు పార్టీ నాయకులే గుర్తించరు

### ● ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఇంటి లోపల ఈటల రాజేందర్ రెడ్డి అని.. గేటు– బయటకు రాగానే ఓబీసీ నాయకుడు అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టానని ఈటల రాజేందర్ చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆయన 24 గంటలు బీఆర్ఎస్ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. ఈటల రాజేందర్ బీజేపీలో ఉన్న విషయం ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కన్ఫ్యూజ్ పొలిటీ–షన్ ఈటల రాజేందర్ అని ఆయన అభివర్ణించారు. లెఫ్ట్ వింగ్‌లో ఉన్న ఈటల రాజేందర్.. పార్టీ అధ్యక్ష పదవి కోసం రైట్ వింగ్‌లోకి వెళ్లారని గుర్తు చేశారు. ఏ పదవి రాకపోవడంతో.. తమ పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలను విమర్శించవద్దని ఈ సందర్భంగా ఈటలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి అయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.. బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అంటున్నారని.. కానీ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. నాడు సోనియాగాంధీ ఈ రాష్ట్రం ఇవ్వబట్టే నేడు ఆవిర్భావ సభలు జరుగుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంగ్లాడ్ మిస్ మ్యాగీని సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇబ్బంది పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు అంటు–న్నారని చెప్పారు. మీ వద్ద వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వాన్ని బద్నం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా మాట్లాడించారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఆమె కుటు–ంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆమె ఇంగ్లాడ్ వెళ్ల వలసి వచ్చిందని చెబుతున్నారన్నారు. దేశంలోనే కేసీఆర్ త్యాగాలు చేసిన నేతగా హరీశ్ రావు అభివర్ణిస్తున్నారని చెప్పారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని అధికారాన్ని పదేళ్లు అనుభవించారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. అధికారుల లిస్ట్.. రెడ్ బుక్‌లో నమోదు చేస్తానని హరీష్ రావు అంటు–న్నాడన్నారు. అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్ అని విమర్శించారు. సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఎక్కడ నుంచి అయినా సమీక్ష చేస్తారని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు అడవుల్లోనైన ఆయన సమీక్ష చేస్తారన్నారు. మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాడు. కానీ గత పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికి పోతుందన్నారు. అమెరికాలో నల్ల ధనాన్ని ఖర్చు పెడితే మీ నాయన అధికారంలోకి రాడంటూ కేటీ–ఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చురకలంటించారు.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారని, గల్లీకి వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె–క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందు తుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమ ర్శిస్తారు. ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారం లోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### ● అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ– అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు– చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు–న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**హన్మకొండ, జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లు శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు పల్లెబోయిన శ్రీనివాస్ కార్యదర్శి ఆలేటి రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన నర్సయ్య, గంగబోయిన రవీందర్, పుట్ట తిరుపతి, శ్రీమూర్తి, పుట్ట రమేష్, పల్లెబోయిన నరేష్, పల్లెబోయిన కృష్ణ, పల్లెబోయిన కుమార్, పల్లెబోయిన రమేష్, పల్లెబోయిన శివమణి, పల్లెబోయిన సంపత్,పల్లెబోయిన రాజు, తిరుపతి,పల్లెబోయిన రమేష్, సురేష్, పుట్ట రాజు, పుట్ట భద్రి, పుట్ట కుమార్, పుట్ట రమేష్, పుట్ట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్**





**హన్మకొండ, జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, సోమవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, పద్మశాలి సంఘం నేతలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించుకొని 10 సంవత్సరాలు అవుతున్న ఈ శుభ సందర్భంలో.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరేలేదని, ముఖ్యంగా నేతన్నాలు, బీసీలు, బడుగు బలహీన వర్గాలు వారికి రావాల్సిన హక్కులు, వాటా ఇంకా అందలేదన్నారు. జనాభా థామస ప్రకారం అయితేనేమి, కుల గణన ప్రకారం అయితే నేమి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వారి హక్కుగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీలు తప్పనిసరిగా బిసి వర్గాలకు 42% రిజర్వేషన్ సీట్లు కేటాయించాలని రాజగోపాల్ డిమాండ్ చేశారు. మరోపక్క నేతన్నలు 50 ఏళ్లు పైపైన వారు మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నారని, ఈ కొత్త జనరేషన్ ఇప్పుడు మగ్గం నేయడానికి ఉత్సాహం చూపించడం లేదని, ఇతర వ్యాపకాలకు వైపు మరలుతున్నారని, కారణం వారికి ప్రభుత్వం సరైన భరోసా ఇవ్వకపోవడం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దీనికి ముఖ్య కారణం అన్నారు. నేతన్నలను కళాకారులుగా గుర్తించి, వారికి ప్రభుత్వం నెలకు రూ. 5000 లేదా 10వేల పింఛన్ మాదిరిగా ఇస్తే తప్ప వాళ్ల జీవితం సాఫీగా నడవదని, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి నేతన్నలకు ఉద్యోగ భద్రత, కుటుంబ భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- **జిల్లా ప్రగతి నివేదిక వివరించిన మంత్రి కొండా సురేఖ**



**హన్మకొండ, జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి ప్రజలను ఉద్దేశించి జిల్లా ప్రగతి గురించి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాలను తిలకించారు. అనంతరం చిన్నారులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాఖడే, ఇంచార్జీ అదనపు కలెక్టర్లు వైవి గణేష్ , మేన శ్రీను , ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు. **అమరవీరుల స్తూపం వద్ద నివాళులు...** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాఖడే పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి

# ఫలించిన ఎంపీ కృషి

- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం**
- **కాజీపేట రైల్వే ఉద్యోగుల భర్తీకి రైల్వే గ్రీన్ సిగ్నల్**
- **కాజీపేట రన్నింగ్ డిపో సిబ్బందిని తరలింపు నిలిపివేసిన రైల్వే అధికారులు**
- **బస్టాండు నిర్మాణానికి కావాల్సిన ప్రత్యాన్మయ స్థల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం**



**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను తగ్గకుండా చూడాలన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు. గతంలో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడ ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకూడదన్నారు. ఉద్యోగులకు భర్తీని సైతం నిలిపివేయడంతో ఉద్యోగులపై భారం పడుతుందన్న విషయాన్ని రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ దృష్టికి ఎంపీ తీసుకువెళ్లారు. ఈ మేరకు త్వరలోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైల్వే జిఎం అరుణ్ కుమార్ ఎంపీకి వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాముఖ్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ కలెక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణం కొరకు త్వరితగతిన స్థల కేటాయింపు నిర్ణయం తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎం గారిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలియజేశారు. రైల్వే విస్తరణ, వారి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సమాన విలువ గల భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన భూమిని విషయంలో రైల్వే అధికారులు ఆమోదం తెలిపితే త్వరితగతిన రైల్వే బస్టాండ్ పనులు వేగంగా జరుగుతాయని తెలియజేశారు. బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన రవాణా సేవలు అందించబడతాయి అన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో ఆరుగురు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఉత్తీర్ణత



**నర్సంపేట, జూన్ 02(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలో అశోక్ నగర్ సైనిక పాఠశాలలో ప్రతిష్టాత్మక ఐఐటీలలో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో తమ ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరుగురిలో ఎం. సత్తిరాం 1221 మరియు బి. కార్తీక్ 1802 ర్యాంకులు సాధించి నేరుగా ఐఐటీలలో సీట్లు పొందే అర్హత సాధించారని తెలిపారు. అదేవిధంగా బి.బాలకృష్ణ 07, ఎస్. మహేష్ 679, కే. విష్ణు 930, డి. రాజ్ కుమార్ 2012 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించి ఐఐటీలలో ఐదు సంవత్సరాల కోర్సులలో ప్రవేశం పొందే అర్హత సాధించినట్లు తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, అడిషనల్ సెక్రటరీ మాధవి లత,డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న , ఓఎస్డి స్పెషల్ స్కూల్స్ నటరాజన్ మరియు ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు తాత గణేష్**



**బయ్యారం, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మెయిన్ రోడ్ అంబేద్కర్ సెంటర్ నందు పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూపొద్దుపొడుపును చూసిన తెలంగాణ బిడ్డలు, ఆనాటి చీకట్లను చీల్చుకుంటూ బయటికొచ్చిన రోజు జూన్ రెండు అని, ఆ మాట తలుచుకుంటేనే తెలంగాణ ప్రజల గుండె ఉప్పొంగుతుందని, ఇది వందల మంది వీరుల నెత్తురుతో, వేల మంది త్యాగాలతో, లక్షల మంది పోరాటాలతో పుట్టిన పండుగ ఇది. కథ కాదు తరతరాల ఆవేదన,ఆత్మగౌరవ పోరాట గాథ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక కేసిఆర్ పరిపాలనలో ప్రగతి ఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిశాయని తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,ఐలయ్య,మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, జగన్,వీరన్న,రాంకోటి,శ్రీను, దేవోజి,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్, పోతుగంటి గణేష్, ఆర్.వి,రవి,చందు సందీప్,రచ్చ చంద్రమౌళి, మునేందర్,తొట్టి హరీష్, అనిల్,రాజేష్ ,లింగస్వామి,వీరబాబు,రావూరి శరత్,పుల్లయ్య, రాము,యాకయ్య,సురేష్,బి.ఆర్.ఎస్. పార్టీ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర మంత్రి కొండ సురేఖతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాఖడే, ఇంచార్జీ అదనపు కలెక్టర్లు వైవి గణేష్ , మేన శ్రీను , ఇతర జిల్లా అధికారులు పాల్గోన్నారు.

# మానవత్వం చాటుకున్న అపర్ణ సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు అపర్ణ



**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన రోడ్ల మీద తినడానికి తిండి లేక, గూడు నీడ లేక కాకిగా జీవిస్తున్న అనాధల పట్ల అపర్ణ సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బొచ్చు అపర్ణ మానవత్వం చాటుకున్నారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, అపర్ణ సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ పెట్రోల్ బంక్ నుండి వరంగల్ బస్టాండ్ వరకు రోడ్లమీద జీవిస్తున్న అనాధలకు ఆహార పొట్లాలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. అనంతరం అపర్ణ మాట్లాడుతూ.. మానవత్వంతో సేవ చేయడం అనేది.. దైవ సంకల్పం అని, ఇలాంటి అనార్తులను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంపై, మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొచ్చు అపర్ణ భర్త నరేష్, కుమారులు రిశ్వాక్, విశ్వాక్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్



**తొర్రూరు ప్రతినిధి, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ అమరవీరుల త్యాగఫలం నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కార్యాలయం సిబ్బందితో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం మాజీ చైర్ పర్సన్ రామచంద్రయ్య తో పాటు మిగతా సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







## ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జాతీయ ప తాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆవిర్భావానికి సంబంధించిన ప్రాముఖ్యతను తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో ప్రజల పోరాటాలు ఉద్యమ నాయకుల త్యాగాలను గురించి మాట్లాడినారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, సహకారం అయ్యేలా పనిచేయడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**- సొసైటీ చైర్మన్ రామస్వామి నాయక్**





**ఖానాపూరం, జూన్ 02 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన గుగులోతు రామస్వామి నాయక్ చైర్మన్. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సిఈఓ దేవినేని వేణు కృష్ణ వైస్ చైర్మన్ డైరెక్టర్స్ వేములపల్లి సునీత నీలం సాంబయ్య ఆబోతు అశోక్ బత్తిని భాగ్యమ్మ భాషబోయిన రాజు బద్దె తిరుపతి సొంటి లక్ష్మయ్య అన్నమనేని రవీందర్ రావు మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ బుషబోయిన ఐలయ్య సిబ్బంది రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కురవిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కురవి, జూన్ 2(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కురవి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య జాతీయ జెండాను అలాగే టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరావేశారు. ఈ సందర్భంగా లాలయ్య మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరిగినటువంటి తెలంగాణ ఉద్యమం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ యొక్క పోరాటాల మూలంగానే తెలంగాణ ఏర్పడిందని అలాగే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణకు టిఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్షఅని అన్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ కెసిఆర్ కి తెలంగాణ రాష్ట్ర సమితికి వెన్నంటి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు గుడి బోయిన రామచంద్రయ్య, నూతక్కి నరసింహారావు, కొనతం విజయ్ గారు నామా సైదులు గుగులోత్ నెహ్రూ, బోడ శ్రీను , చిన్నం భాస్కర్ , గాడి పెల్లి రాములు, బాణోత్ సంజీవ, గుగులోతు.లాలు గారు యూత్ అధ్యక్షుడు బానోత్ రమేష్ , షేక్ రంజాన్ బస్వ శ్రీను కొత్త రాంబాబు సర్పంచులు వినోద్ ,చంద్రు సంగెం.భరత్ ఇరుగు వెంకన్న వినోద్ సీనియర్ నాయకులు కన్నగంటి వెంకటరమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల ముందస్తు అరెస్టులు అన్యాయం...

**● పురుమల్ల శ్రీనివాస్ సస్పెన్షన్ ఎత్తివేయాలని విన్నవింపు.**





**కరీంనగర్,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల స్థానికంగా జరిగిన కరీంనగర్ జిల్లా రివ్యూ మీటింగ్ సందర్భంగా విచ్చేసిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతి పత్రం సమర్పించే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై పోలీసులు ముందస్తు అరెస్టులు జరపడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పార్టీ సేవలలో విశేషంగా కృషి చేసిన వ్యక్తి అని గుర్తు చేస్తూ, ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాల్సిందిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి అధికారికంగా విన్నవించామని కార్యకర్తలు తెలియజేశారు. ఈ సమావేశంలో పర్వతాల మల్లేశం, అట్టేపు వేణు, సతినేని శ్రీకాంత్,సర్దార్ అమంజీత్ సింగ్,ఆశిష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారందరూ ఈ అరెస్టులను నిరసిస్తూ, పార్టీకి నిస్వార్థంగా పనిచేస్తున్న నేతలతో ఈ రకమైన చర్యలు తీసుకోవడం అనుచితమని అభిప్రాయపడ్డారు.

## బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...





**కరీంనగర్,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, రాపర్తి ప్రసాద్, కొట్టే మురళీకృష్ణ , కోడూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని , వారందరినీ ఓదార్చారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వండి

**● ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు**



**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలోని స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రాన్ని సోమవారంఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల అధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండా సమీపాన 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు ఇవ్వకుండా విస్మరించడం జరిగిందని తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా నిరుపేదలను గుర్తించి అట్టి 280 ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని పాలకుర్తిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. వినతి పత్రం పై స్థానిక ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులైన నిరుపేదలకు గుర్తించి డబుల్ రూములు ఇస్తానని హామీ ఇచ్చినందుకు వారికి పూర్తి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, అర్హులైన నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ, జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ టీచర్స్ కాలనీ ఫేస్ -2 కాలనీకి చెందిన కృష్ణామూర్తి అనారోగ్యంతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## జిల్లా కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

**● జాతీయ జండా ఎగురవేసిన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్**





**భూపాలపల్లి, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవనీయులు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ గారు పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి గారు, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు గారు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని గారు, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు గారు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కంప అక్షయ గారు, జి. ప్రియాంక గారు, సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్ గారు, భూక్యా రమేష్ నాయక్ గారు, సంగేమ్ రవీందర్ గారు, వేశాల రవీందర్ గారు, అశోక్ రెడ్డి గారు, రజినీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ...

**● తెలంగాణ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చల్మెడ**

**● ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**









**వేములవాడ,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని, ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాష్ట్రంలో వారి పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆనాటి రోజులు మళ్ళీ రావాలని కోరుకుంటూ జూన్ 2 సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బ్రతుకులు ఉంటాయని వారు భావించి 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తీసుకవచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలన తర్వాత అబద్దాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, అంజద్ పాషా, చేపూరి రవీందర్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు, నాయకులు సుంకపాక రాజు, సత్యం, పోతూ అనిల్ కుమార్, సందీప్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, ఫెరోజ్, అసద్, ఉమర్, రఫీ, మాజీ సర్పంచులు సుమన్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**మహబూబాద్ జిల్లా,జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని, దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.



# ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

**గంగాధర జూన్ 2. (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని 33 గ్రామాల్లో 721 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, అర్హులైన మండలం ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఒక్క గంగాధర మండలంలోని 721 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలకు అండగా నిలిచిందని కొనియాడారు. 10 ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో అసలైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని కొనియాడారు.అంతకముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రోమాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం జూన్,2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ముందు నుండి బిజెపి చిన్న రాష్ట్రాలకే మొగ్గు చూపుతుందని, అందులో భాగంగానే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రజల వాణిని వినిపించి రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆజ్యం పోసింది బిజెపినేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తూ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్‌లు తీవ్రంగా మోసగిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చే అభివృద్ధి ఫలాలకు స్థానిక ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకుంటూ పబ్బం గడుపుతున్నాయని, అంతకు మించి చేసే అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పాలకులు ముందుకు సాగాలని, లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర రథసారథి కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంట్యాల విద్యాసాగర్, సన్నే ఉదయ్ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య యాదవ్, రుద్ర ప్రదీప్, శ్యాంరాథోడ్, మందడపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.**సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు...** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు బిజెపి జాతీయ నాయకులు, కర్నాటక, తమిళనాడు కో%-%ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు తన అమూల్య సందేశాన్ని వినిపించారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హుజూరాబాద్ అధ్యక్షురాలిగా తాళ్లపెల్లి దేవేంద్ర నియామకం

**హుజూరాబాద్,జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) హుజూరాబాద్ నియోజకవర్గం అధ్యక్షురాలిగా తాళ్లపెల్లి దేవేంద్ర నియమితులయ్యారు. హుజూరాబాద్‌లోని శాతవాహన స్కూల్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు పి.వి. సౌమ్య, మీడియా ఇన్‌చార్జి పర్కాల సమ్మయ్య గౌడ్ నియామక పత్రాలు అందజేశారు. మానవ హక్కుల




ఉల్లంఘనలు, వ్యాపార రంగాల్లో దోపిడీపై పోరాడతామని సౌమ్య తెలిపారు. బాధ్యతలను నీతిగా నిర్వర్తిస్తానని దేవేంద్ర అన్నారు.హుజూరాబాద్ మండల అధ్యక్షురాలిగా పంజాల లక్ష్మి, జమ్మికుంటకు ఇటుకల స్వరూప, కమలాపూర్‌కు బి. చంద్రకళ నియమితులయ్యారు. నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా మల్లెల సరిత, ఉపాధ్యక్షురాలిగా సబ్బని మాధవి తదితరులు బాధ్యతలు స్వీకరించారు.**ఎస్సై భార్గవ్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్ ఒక దళిత యువకుడిని కొట్టిన సంఘటనపై రాష్ట్ర అధ్యక్షురాలు పి.వి. సౌమ్య స్పందించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాడతామని, ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు






**ఖమ్మం, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**బయ్యారం,జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బయ్యారం మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి సిఈఓ పురుషోత్తం,ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాంజీ నాయక్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్ కుమార్, యునాని హాస్పిటల్లో డాక్టర్ శంకర్, కొత్తపేట విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సుమన్, సొసైటీ కార్యాలయంలో మూల మధుకర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యాలయాలలో, కళాశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో సిబ్బంది జెండా ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నాయిని శ్రీను,గాంధీ సెంటర్ నందు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల శ్రీనివాస్, తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్, దైవదినం,సుమన్, ఊకె రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మున్సిపాలిటీలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బాగంగా వర్ధన్నపేట మరియు పర్వతగిరీ మండలాల అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు..





# హుజురాబాద్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**హుజురాబాద్,జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లోనూ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.పలువురు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వీ మాధవి, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ రమేష్ బాబు, రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కే కనుకయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే సమ్మయ్య, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ బి శ్రీనివాస్, సర్కిల్ కార్యాలయంలో సీఐ కే కరుణాకర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ గుండా సునీత జాతీయ పతాకాలను ఎగురవేశారు.వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ ఛైర్మన్ గుడూరి రాజేశ్వరి, వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, సెక్రటరీ పీ అశోక్ తో పాటు డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని జాతీయ పతాకాలను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు, బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, వివిధ పాఠశాలల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ మున్సిపల్ కార్మికులకు కమిషనర్ సమ్మయ్య సన్మానం నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, పలువురు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన వేడుకలు..



**కరీంనగర్ టౌన్, జూన్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి. రామకృష్ణారావు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, కొత్తపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ, శ్రీనివాస్ కుర్ర తిరుపతి, సుధగోని మాధవి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరు మోహన్, శాతవాహనయూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## బయ్యారం మండలంలో రెవిన్యూ సదస్సుల షెడ్యూల్

**- తాహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):**భూభారతి పై రాష్ట్ర రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలు పరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామాల పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు తెలిపారు. 3వ తేదిన మండలంలోని గురిమెళ్ళ,వెంకటాపురం రెవెన్యూ గ్రామాలలో ప్రారంభమవుతుందని తెలిపారు,4న,(గౌరారం, కొమరారం) 5న,(మెట్ల తిమ్మాపురం,కంబాల పల్లి).6న(రామచంద్రపురం, లింగగిరి). 9న(జగత్రావుపేట, కొత్తపేట).10న,) గంధంపల్లి, ఉప్పలపాడు). 11న,(ఇర్సులాపురం సింగారం).12, 13న, బయ్యారం, ధర్మాపురం, కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండీ 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు .

## ఆదర్శ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**- ప్రిన్సిపాల్ మేకల రమేష్**



**చిట్యాల, జూన్ 2 (పిసిడబ్ల్యూన్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల,కళాశాలలో (మోడల్ స్కూల్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు తెలంగాణ వేడుకలను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మేకల రమేష్ మాట్లాడుతూ ఎన్నో ప్రాణ త్యాగాలను అర్పించి పోరాట పటిమతో వెనుకంజు వేయకుండా తెలంగాణ పోరాట యుద్ధ రంగంలో ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రం కోసం ఎందరో ఎందరెందరు వీరులు ప్రాణ త్యాగాలు చేశారు దాని పుణ్య ఫలితమే ఈరోజు మనకు సిద్ధించిన తెలంగాణ ఏ ఒక్కరి వలన మనకు రాలేదని ప్రొఫెసర్ జయశంకర్ సార్ వంటి మేధావులు ఎందరెందరో తమ జ్ఞాన బోధనను ప్రజల్లో చొప్పించి చైతన్యం కలిగించిందన్నారు అనంతరం జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శివ పాఠశాల కళాశాల చైర్మన్ పుల్ల మౌనిక ఎండి షబిరుద్దీన్ ఆరేపల్లి రామస్వామి భాస్కర్ మొరే సాగర్ అశోక్ హాస్టల్ కేర్ టెకర్ రాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాల, జూన్ 2 (పిసిడబ్ల్యూన్యూస్):**చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జాతీయ జెండా ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారుగతంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ బీసీల అందర్నీ ఎలాంటి సంక్షేమ పథకాల అందించక అనేక ఇబ్బందులకు గురిచేస్తూ తమ స్వలాభం కోసం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన కేసీఆర్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు అదే తీరుగా ప్రజాసంక్షేమ పథకాల అమలు అందరికీ అందిస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,కామిడి రత్నాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్ నాయకులు పాలెపు రాంబాబు , ఏరుకొండ గణపతి ,చిలుముల రాజమౌళి , తదితరులు పాల్గొన్నారు



# క్రైస్తవుల ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

- **ఎన్నికల్లో క్రైస్తవుల సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టున్న ఎమ్మెల్యే నాగరాజు, నాయిని**
- **జిల్లా ఎమ్మెల్యేల సమిష్టి కృషి వలన క్రైస్తవ స్మశాన వాటికకు 3 ఎకరాల భూమి కేటాయింపు**
- **సంఘ కాపరులకు జీఓ కాపీని అందించిన ఎంపీ కావ్య ,ఎమ్మెల్యేలు నాయిని,కే ఆర్ నాగరాజు**








**హన్మకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజము ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని ఎంపీ కడియం కావ్య కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నా గెలుపు లో క్రైస్తవ సోదరుల గురించి కృషి ఎంతగానో ఉందని, ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నాం.క్రైస్తవుల సోదరుల సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన మీరిచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశం. గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా అన్ని కులాలకు, మతాలకు సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడం నా నియోజకవర్గం మడికొండ లో స్థలం కేటాయించడం ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని, గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు,ఎంపీ ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు,సంఘ కాపరులకు అందజేశారు. తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు, కాపరులు ఎమ్మెల్యేలను స్మరించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

# సెంటినరీ బాప్టిస్టు చర్చి అభినందన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మనుషులు అంతరిక్షంలోకి వెళుతున్నారు, చంద్ర మండలంలోకి వెళుతున్నారు కానీ ఒక మనిషి చనిపోతే పూడ్చిపెట్టడానికి 6 అడులగు స్టలం దొరకని పరిస్థితిలో ఉన్నామంటూ ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని క్రైస్తవుల కోసం మూడెకరాల గ్రేవ్ యార్డ్ స్థలం కేటాయించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి భారతదేశాన్ని సైతాన్ లా పట్టి పీడిస్తుందని ఎంపీ డా. కడియం కావ్య విమర్శించారు. మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచానికి తెలియకుండా బిజెపి కప్పిపెడుతుందని అన్నారు. క్రైస్తవులను ఏ విధంగానైనా సరే అణిచివేయాలని చూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. క్రైస్తవులంతా ఏకతాటిపైకి వచ్చి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో గెలిపించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. గ్రేవ్ యార్డ్ కొరకు శ్రమించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేయాల న్నారు. గ్రేవ్ యార్డ్ లో సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్, ఇతర అవసరాలకు తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు కేటాయిస్తానని ఎంపీ తెలియజేసారు. క్రైస్తవులకు అండగా తానున్నానని, అన్నివేళలా క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుంది

- **దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నాము**
- **(6) గ్యారంటీలు అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు,**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబాబాద్ జిల్లా, మరిపెడ జూన్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందన్నారు, ఆయన మరిపెడ మండల కేంద్రంలో జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు పంపిణీ, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం, నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు,పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం 5 లక్షల మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను నిర్మించడం జరుగుతుంది అని అన్నారు.గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం మన ప్రభుత్వం నూతన రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది అని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన వేగమైన భూ సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగింది అని రేపటి నుండి జూన్ 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుంది అన్నారు.యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువత సన్మార్గంలో నడవడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందని,ఉద్యోగార్దులను 20వేల సంస్థలను 10 లక్షల వృత్తి నైపుణ్య కోర్సులను నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఇందిరా సౌర గిరిజన వికాసం, సన్న బియ్యం, రైతు బీమా, రైతు పంట రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, చెంచుల కు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు మంజూరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అన్నారు.అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు, ఇందిరమ్మ మోడల్ ఇల్లును సందర్శించారు.మరిపెడ మున్సిపల్, రూరల్ పరిధిలోని అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లా పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో వచ్చినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.స్వచ్ఛత పారిశుద్ధ్యం పై సభకు వచ్చిన వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సభను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల అమలు తదితర అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సంబంధిత గృహ నిర్మాణం, వ్యవసాయ, రెవెన్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

● పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ● పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు

● ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి ● ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. సోమవారంవర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత రూ. 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎమ్మార్వో ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి




**పరకాల, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో విద్యార్థుల బలిదానాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేసిన త్యాగ ఫలితంలో ఈ తెలంగాణ ఆవిర్భావాన్ని మనం జరుపుకోవడం సంతోషకరమైనదని, ముఖ్యంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను అందిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ ,మార్కెట్ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, భోగం కమల, నల్లెల కుమారస్వామి, పెండ్యాల కుమారస్వామి, ఎండి రంజాన్, వైద్యుల వెంకటరాజి రెడ్డి, శానం కుమారస్వామి, గాదె విజయ్, బుడిమే రాజయ్య , మలకపేట శ్రీ భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీర్ మహేందర్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, రాయపర్తి మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల పట్టణ సమన్వయ కమి టీ సభ్యులు సోద రామకృష్ణ, పరకాల మండల పట్టణ సీనియ ర్ కాంగ్రెస్ నాయకులు, ఆర్డీఓ నారాయణ , తహసిల్దార్ విజయ లక్ష్మి మార్కెట్ కార్యదర్శి, సిబ్బంది రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కరీంనగర్ నారాయణ విద్యార్థుల సంచలనం...

**కరీంనగర్,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):**సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి సరికొత్త చరిత్రను లిఖించారు. ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో గిరి సాత్విక్ 1448 వ ర్యాంకు, డి. జస్వంత్ 4347 వ ర్యాంకు, మరియు పి. శివాని 10497 వ ర్యాంకు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ, నారాయణ విద్యాసంస్థల ప్రత్యేకమైన కరికులం, ప్రతి వారం నిర్వహించిన పకడ్బందీ పరీక్షలు, మరియు గురువుల నిరంతర ప్రోత్సాహం తమ విజయానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.కళాశాల డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. గురువుల అంకితభావంతో కూడిన శిక్షణ, నారాయణ విద్యాసంస్థల షెడ్యూల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని ఆయన ప్రశంసించారు.కళాశాల ఏజీఎం తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థులు ఇంతటి గొప్ప ర్యాంకులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవలే జేఈఈ మెయిన్స్‌లో మంచి ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులు, నేడు వెలువడిన అడ్వాన్స్ ఫలితాలలో కూడా చరిత్ర సృష్టించారని అన్నారు. జేఈఈ మెయిన్స్, ఐఐటీ, ఎప్ సెట్ తో పాటు, అకాడమిక్ ఫలితాల్లో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు.అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని నారాయణ విద్యాసంస్థల జీఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, మరియు కోర్ డీన్ నటరాజన్ అభినందించారు.






# అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన...

● రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం,డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఓదెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన ఇన్చార్జి జిల్లా జడ్జి సాధన....

**కరీంనగర్,జూన్02(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టులో ఆవరణలో ఇంచార్జ్ జిల్లా జడ్జి డి సాధన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో పోలీసువందనం స్వీకరించిన అనంతరం ఇంచార్జ్ జిల్లా జడ్జి సాధన జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు, సబ్ కోర్ట్ న్యాయమూర్తులు, డిఎల్ యస్ఏ సెక్రెటరీ వెంకటేష్, మెజిస్ట్రేట్లు ,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాధవి ,కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సిరోల్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగరవేసిన తాసిల్దార్ పున్నం చందర్



**మహబూబాబాద్, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ పున్నం చందర్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండాను అంగరంగ వైభవంగా ఎగరవేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు. మండల ప్రాథమిక వైద్యశాల అధికారులు పాల్గొన్నారు.

# మా సాయి బోధి వృక్ష ప్లే స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని కల్లు మండువా జంక్షన్ సమీపం లోని నూతన మా సాయి బోధి వృక్ష ప్లే స్కూల్ నువర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి స్కూలు యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసే స్కూల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.తదనంతరం చిన్నారి చేసిన భరతనాట్యాన్ని తిలకించి అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. చిన్నారులకు ఆట, పాటల ద్వారా విద్యా బుద్ధులు నేర్పించే ఈ ప్లే స్కూల్ అనతి కాలంలోనే వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హన్మకొండ లాంటి నగరంలో సృజనాత్మకత జోడించిన పాఠశాలలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బోధన, నిబద్ధత గల అధ్యాపక బృందంతో కూడిన స్కూల్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్కూల్ నిర్వాహకులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, సీనియర్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, మహిళా నాయకులు శనిగరపు అనిత, వియ్యాల సునీత, సుమజ సుమాజ భూఖ్య విజయ్, మహేంద్రనాథ్, రవీందర్ రెడ్డి లావుడ్య శ్రీను నాయక్, ఊర శ్రీనివాస్, ఇమ్మడి సురేందర్ పల్లకొండ విజయ్, మోర అనిల్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శం

**• రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

**భూపాలపల్లి, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథి విచ్చేసిన ఆయన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. అనతరం ఐడిఓసి కార్యాలయానికి చేరుకుని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల ద్వారా అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ. కార్యక్రమాలను వివరించారు.**బ్యాంకు లింకేజి** మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల 384 సంఘాలకు 255 కోట్ల 82 లక్షలు బ్యాంకు లింకేజి రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3 వేల 98 సంఘాలకు 256 కోట్ల మంజూరు చేశాం. 6 వేల 255 సంఘాలకు 10 కోట్ల 53 లక్షలు వడ్డీలేని రుణాలు మంజూరు చేశామన్నారు.స్త్రీనిధి గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపుకు చేపట్టిన ఈ పథకానికి 24 కోట్ల 56 లక్షలు బ్యాంకు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 16 కోట్ల 37 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. మహిళాశక్తి మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి చేపట్టామని, మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు అవగాహన కల్పించామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధికల్ కల్పనకు వ్యాపారాలు నిర్వహణకు 13 రకాల అవకాలు కల్పించామని, ఇందుకు 14 వేల 561 మందికి ఉపాధి కల్పన లక్ష్యం కాగా 4 వేల 877 మందిని ఎంపిక చేశామని అన్నారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకంతో ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆర్థిక భారం తగ్గడంతో పలు కుటుంబాలకు లబ్ధి జరుగుతోందని, జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 24 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేయగా కోటి 23 లక్షల 88 వేల కోట్ల రూపాయలు ఆదా జరిగిందని, ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తున్నదని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేట్టామని, మహిళల పేరునే ఇండ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు 5 వేల 233 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టిన లబ్దిదారులకు ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదోళ్ల సొంతింటి కలను సాకారం చేశామని తెలిపారు. రైతుభరోసా ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృషి చేస్తోందని, పేదోడి రాజ్యం రావాలని, ప్రజా ప్రభుత్వం కావాలన్న ప్రజాభీష్టం మేరకు రైతుభరోసా అమలు చేయడానికి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయాలు తీసుకోవాలని భావించిన ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ చేపెట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులను గుర్తించి రుణమాఫీ చేశామని, జిల్లాలో ఒక లక్షా ఒక వేయి 479 మంది రైతులకు 94 కోట్ల 97 లక్షల రూపాయలు రుణ మాఫి జరిగిందన్నారు. ఈ సంవత్సరం సీజన్ ముందుగానే ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని, నకిలి విత్తనాలు, ఎరువులు నియంత్రణకు పిడి యాక్టు నమోదు చేస్తున్నామని తెలిపారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలు టాస్క్ ఫోర్సు టీములు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.రైతుబీమా మరణించిన రైతన్నల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుందని. వార్షిక ప్రీమియం చెల్లిస్తూ రైతుబీమా అమలు చేస్తున్నామని,





అకాల మరణం చెందిన రైతు కుటుంబానికి 5 లక్షలు పరిహారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ పథకానికి 72 వేల 188 మంది రైతులు నమోదు కాగా మరణించిన 189 రైతు కుటుబాలకు 9 కోట్ల 45 లక్షలు ఆర్థికసాయం అందించామని వివరించారు.**ధాన్యం సేకరణ::-** గత రెండు సంవత్సరాల కంటే ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతోందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి 2,320, సాధారణ రకానికి 2,300 మద్దతు ధరను ప్రకటించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. వానాకాలంలో 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా 21,779 మంది రైతుల నుండి 1,04,210 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 162 కోట్ల 84 లక్షలు అదేవిధంగా సన్నరకం ధాన్యానికి 41 కోట్లు బోనస్ చెల్లించా మన్నారు. యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరంలో ఇప్పటి వరకు 43 వేల 990 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కాగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 12 వేల 319 మంది రైతుల నుండి నుండి 74 వేల 425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి 79 కోట్ల 68 లక్షలు చెల్లింపు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నామని పేర్కొన్నారు.సహకారశాఖ 10 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 34 వేల 122 మంది రైతులకు 76 కోట్ల 52 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. సహకార సంఘాలు, డిసిఎంఎస్ ద్వారా 12 కోట్ల 72 లక్షల విలువ గల 16 వేల 445 మెట్రిక్ టన్నుల ఎరవులను రైతులకు సరఫరా చేశామని తెలిపారు. ఈ సంవత్సరపు సీజన్ 10 సహకార సంఘాల ద్వారా 2 వేల 471 మెట్రిక్ టన్నుల ఎరువులు, 3.9 మెట్రిక్ టన్నుల విత్తనాలు సరఫరా చేశామన్నారు.భూభారతి ధరణి భూతంతో ప్రజలు ఎన్నో కష్టాలను అనుభవించారని, ధరణి లోపాలను సరిచేసేందుకు తెచ్చిన భూ మాత చట్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి దేశవ్యాప్తంగా అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని తెచ్చి శాసనసభ ఆమోదం ద్వారా చట్టాన్ని తెచ్చామని అన్నారు. రెవిన్యూ పరిపాలనలో సురక్షిత, వినూతనమైన అత్యాధునిక ఆన్లైన్ పోర్టల్ భూ మాత ద్వారా భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని, భూ భారతి చట్టంపై జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించామని, రేగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 11 రెవిన్యూ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల నుండి భూ సమస్యల దరఖాస్తులు, అదేవిధంగా చట్టంపై



సలహాలు, సూచనలు తీసుకున్నామని, భూ సమస్యలపై ప్రజల నుండి దాదాపు 5 వేల 112 దరఖాస్తులు రాగా వచ్చిన పిర్యాదుల ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులకు పట్టాలు అందచేస్తున్నారు. త్వరలో అన్ని రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నాం. ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.పౌరసరఫరాల శాఖ పేద ప్రజల ఆహార భద్రత కల్పనే ధ్యేయంగా 277 చౌక దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం లక్షా 25 వేల 589 కార్డులు ద్వారా 3 లక్షల 65 వేల 10 మంది కుటుంబ సభ్యులకు 2 వేల 365 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశామని తెలిపారు. 9 వేల 355 అంత్యోదయ కార్డుదారులకు ప్రతి నెలా 35 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, అదే విధంగా 36 అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున ఉచితంగా బియ్యం ఇస్తున్నామని, జిల్లాలోని 62 సంక్షేమ వసతి గృహాలకు, 479 పాఠశాలల విద్యార్థులకు, 644 అంగన్వాడీ కేంద్రాలకు ప్రతి నెలా 1694 క్వింటాళ్ల పోర్టిఫైడ్ సన్నరకం బియ్యం సరఫరా చేస్తున్నామని, మార్చి 2025 మాసం నుండి 2 వేల 375 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, అదేవిధంగా 12 వేల 200 మందిని చేర్పులు చేశామన్నారు. ప్రజాపాలన, కులగణన కార్యక్రమంలో 29 వేల 344 నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు రాగా పరిశీలించి 8 వేల 758 మంది అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహాలక్ష్మి గ్యాస్ పథకం ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్న సంకల్పానికి వెరవకుండా ముందుకు తీసుకెళుతూ 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్లు అందించడానికి మహాలక్ష్మి పథకాన్ని ప్రజా ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్షా 95 వేల 518 గ్యాస్ సిలెండర్లు సరఫరా చేసి 54 కోట్ల రూపాయలు సబ్సిడిని చెల్లించామన్నారు.విద్యుత్ శాఖ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడానికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్తు ఇస్తున్నామని, జిల్లాలో 46 వేల 36 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లుకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రెండు వందల లోపు విద్యుత్ వినియోగించుకున్న 55 వేల మంది వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల 97 లక్షలు ప్రభుత్వమే చెల్లింపు చేసిందని, 250 యూనిట్లులోపు విద్యుత్ వినియోగించుకున్న 1234 మంది సెలూన్, లాండరీ, ధోభీ ఘాట్ వినియోగదారులకు, 206 సియం గిరివికాసం లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,





ఇందుకు గాను కోటి రూపాయలు మంజూరు చేశామన్నారు.మహిళా శిశు వయోవృద్దుల మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ రెండు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 644 అంగన్వాడీ కేంద్రాలున్నాయని, 55 మిని అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేశామన్నారు. ఇటీవలే కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం పథకానికి శ్రీకారం చుట్టి 14 నుండి 18 సంవత్సరాల వయస్సున్న కిశోర బాలికలకు రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టామని, ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారికి 15 చిక్కీల ప్యాకెట్లు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందచేయనున్నామని తెలిపారు. ఈ పథకానికి 7 వేల 338 మంది నమోదయ్యారని తెలిపారు. **సరస్వతి పుష్కరాలు:** మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని, అశేష భక్తజనంతో కాళేశ్వరం జనసంద్రంగా మారిందని దాదాపు 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కరా స్నానాలు ఆచరించి సరస్వతి మాతా ఆశీస్సులు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నేతృత్వంలో జిల్లా యంత్రాంగం 12 రోజులపాటు అలుపెరగని నిర్విరామ సేవలు అందించిన యంత్రాంగం భక్తుల మన్ననలు పొందారని, జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సరస్వతి పుష్కరాల్లో విస్తృత ప్రచారం చేశారని ప్రత్యేకంగా పాత్రికేయుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగామారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.ఈ సందర్భంగారాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు.అనతరం రైతులకు మేలు రకం విత్తనాలు. పంపిణీ చేశారు. తదుపరి పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన తెలంగాణ ఉద్యమ గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డిఓ రవి, ఏఎస్పి నవీన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకర్గానికి ఎన్ని నిధులైనా ఇస్తామని, ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తాం





**• భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటి హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ద్వారా 120 కొట్లతో రహదారి పనులు, కమ్యూనిటి హాల్స్ ఇచ్చామని, 5 కోట్లతో చెల్పూర్ వద్ద బస్ స్టాండ్, అన్ని రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గణపురం వద్ద 40 ఎకరాలలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. దరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, దరణిని రద్దు చేసి నిరుపేదలకు అందుబాటులోకి భూ భారతి చట్టం తెచ్చామని తెలిపారు. మంగళవారం నుండి జరుగనున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. వర్గీకరణ 30 సంవత్సరాలు నుండి జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్మానాన్ని అమలు చేయడానికి ఏ,బి,సి,డి వర్గీకరణ చేసినట్లు తెలిపారు. బిసి వర్గాలకు 48 శాతం రిజర్వేషన్స్ కల్పించనున్న ట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 3046 ఇందిరమ్మ ఇండ్లు, సాయంపేట మండలానికి 454 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, టేకుమట్ల, మొగుళ్ల పల్లి మండలాల్లోని 211 మహిళా సంఘాలకు 16.50 కోట్లు, మున్సిపల్ పరిధిలోని 12 సంఘాలకు 2 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో వ్యాపారాలు నిర్వహించి మహిళలు పారిశ్రామిక వేతలుగా ఎదగాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడించిందని ఈ కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సన్నర కాలంలో దాదాపు 58 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. 4వేల కోట్ల రూపాయలతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోలు ఉచితంగా చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని పేదోళ్ళు కడుపునిండా అన్నం తింటున్నారని అన్నారు. డిబియం 38 ద్వారా బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. 14 కోట్లతో ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలకు మూడవ అంతస్థు, అలాగే 203 వైద్యులు, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని, మీ నమ్మకాన్ని వమ్ము చేయక నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందిర మహిళ శక్తి, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టిసి బస్సులు, మహిళల స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టిన తెలిపారు. నిరుపేదలను ప్రామాణికంగా తీసుకొని పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరిగినట్లు తెలిపారు. అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారుల ద్వారా లబ్ధిదారుల విచారణ నిర్వహించి ఎంపీడీవోల ద్వారా నుండి తనకు జాబితా వచ్చిందని అట్టి జాబితా ఆధారంగా తీసుకొని నిరుపేదలైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని కోసం అవసరమైన వారు బ్యాంకు లింకేజీ రుణాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడీ లోకీలాల్, డిఆర్డిఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చిట్యాల, రేగొండ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య, గణపురం సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం

● ముఖ్యఅతిథిగా నాగూర్ల





**పరకాల, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల ఎరువులు పురుగుమందులు, విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షులు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షుడిని కమిటీని అభినందించారు. అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ, కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చెపించడం జరిగింది అనంతరం శాలువాలతో సత్కరించి బొకే అందించి నూతన కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన డీలర్ మహాశయులకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని బాధ్యతాయుతంగా నాకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జిల్లా కమిటీకి పరకాల అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకి వ్యాపారస్తులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ, జూన్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని శివునిపల్లి లోని సిరిపురం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 18 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ దేశానికి తలమానికంగా నిలిచిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలకు నాలుగు లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. 22,500 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల ప్రజల సొంతింటి కల నెరవేరలేదన్నారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి అనేది నా ఉద్దేశం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. 800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి, 26 కోట్ల రూపాయలతో రెవెన్యూ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 50 కోట్లతో నియోజకవర్గంలోని సిసి రోడ్ల నిర్మాణం, 8 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, ఘనపూర్ ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములను కబ్జా చేసి, వేల కోట్ల రూపాయల కూడ పెట్టారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటుంది అని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన రాజకీయ భిక్షతోనే కడియం శ్రీహరి అంటే ఒక పని చేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓ డివిస్ వెంకన్న డి ఆర్ డి ఓ వసంత డిపిఓ స్వరూప మున్సిపల్ కమిషనర్ రవీందర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


# తొర్రూరు బస్టాండ్‌లో శిగలు పట్టుకొని కుస్తీ పోటీలకు దిగిన మహిళలు?

● ఒక్కో బస్సులో 80 నుండి 100 మంది ప్రయాణం



**తొర్రూరు ప్రతినిధి, జూన్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కాంగ్రెస్ పార్టీ గెలవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టారు. నాటి నుండి నేటి వరకు మహిళలతో కిక్కిరిసిపోతున్న ఉచిత బస్సులలో పురుషులకు ప్రవేశం లేదన్నట్లుగా మహిళలు ప్రవర్తించే తీరు పురుష ప్రయాణికులకు దిక్కుతోచని స్థితిగా ఏర్పడుతుంది అంటున్నారు ప్రయాణికులు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ఆర్టీసీ బస్సుల్లో జరుగుతున్న గొడవలను ప్రతినిత్యం చూస్తూనే ఉన్నాం. అదే తరహాలో సోమవారం రాత్రి(19.30)7.30 జగద్గిరిగుట్ట బస్సు వద్ద తోరూర్ బస్టాండ్ లో ఇద్దరు మహిళల వద్ద ఏర్పడిన వివాదం శిగలు పట్టుకొని కుస్తీ పోటీలకు దిగాల్సి వచ్చింది. ఇద్దరు భార్యాభర్తలు బస్సు ఎక్కకుండా మరో జంటను అడ్డుకోవడంతో ఇద్దరు మధ్య చెలవేగిన వివాదం ఇది. అప్పటికే బస్సులో సుమారు 80 మంది వరకు ప్రయాణికులు ఎక్కిన మరో 20 మంది వరకు ప్రయాణికులు బస్సులో వెళ్లాల్సి ఉంది. ఇది చివరి బస్సు కావడంతో బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులను చూసి స్టేషన్ మేనేజర్ ఉప్పల్ రింగ్ రోడ్ వరకు మరో బస్సును ఏర్పాటు చేశారు. వీటి కన్నా ముందు రాత్రి 7 గంటలకు వెళ్లాల్సిన జగద్గిరిగుట్ట బస్సులో కూడా సుమారు 80 మంది పైగానే ప్రయాణికులు వెళ్లారు. పురుష ప్రయాణికులు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలకు పల్లె వెలుగు బస్సులలోని ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయాలని ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని తొలగించాలని పేర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు పురనాలోచనచేసి పురుషులు ప్రయాణించే విధంగా చూడాలంరన్నారు.

# రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూన్ 2 (పిసి డబ్ల్యూన్యూస్):** జూన్ 3వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణకు మండల వారిగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, సదస్సులపై అన్ని మండలాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భూ సంబంధించిన అంశాలలో ప్రజలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజల సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, పట్టాదారుల రికార్డులు, జనరల్ రెవెన్యూ పనితీరు మొదలైన అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని సమీక్షించాలని తెలిపారు. అధికారులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని ప్రజలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఈ సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి సదస్సులో వచ్చిన అభ్యర్థనలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పక్కా రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పక్కాగా రిజిస్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ముందస్తుగా టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల






**పరకాల, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, మా ప్రభుత్వం రాష్ట్రంలోని పేద వర్గాలకు అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి గారు, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

● క్రైస్తవుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన ప్రభుత్వం ఎమ్మెల్యే నాయిని ● జిల్లా ఎమ్మెల్యేల సమిష్టి కృషి వలన క్రైస్తవ స్మశాన వాటికకు 3 ఎకరాల భూమి కేటాయింపు..

● CBC చర్చ్‌లో అందరి సమక్షంలో సంఘ కాపరులకు జీఓ కాపీని అందించిన ఎంపీ కావ్య , ఎమ్మెల్యేలు నాయిని,కే ఆర్..

**హనుమకొండ, జూన్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజము ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నామని, క్రైస్తవుల సోదరుల సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన..మీరిచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశం అని, గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రెండు అతిపెద్ద నగరమైన త్రినగరిలో అన్ని కులాలకు,మతాలకు సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడం అని, మడికొండలో స్థలం కేటాయింపుకు స్థానిక శాసన సభ్యుడి కృషి ఉన్నది. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని, గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఎమ్మెల్యేలు,ఎంపీ ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు,సంఘ కాపరులకు అందజేశారు.తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు,కాపరులు ఎమ్మెల్యేలను స్మరించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్,రామ కృష్ణ ,డిన్న,అనిల్ కుమార్,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...



**కరీంనగర్ టౌన్ జూన్ 02(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ హాజరై తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎం బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి బొగ్గు టిప్పర్ బోల్తా

**కాటారం, జూన్ 02(పిసి డబ్ల్యూ న్యూస్):** మండలం కేంద్రం ధన్వాడ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై బొగ్గు టిప్పర్ సోమవారం అదుపు తప్పి బోల్తా పడింది. మల్హర్ మండలం తాడిచెర్ల ఓసీపీ నుంచి భూపాలపల్లికి బొగ్గుతో వెళ్తున్న టిప్పర్ కిష్టంపేట స్టేజి సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కారును ఓవర్ టేక్ చేయబోయి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అవడంతో 108లో భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం, ఓవర్ లోడు వల్లనే ప్రమాదం జరిగినట్లు అక్కడ ఉన్నవారు తెలిపారు.